జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 10-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 123 పేజీలు: 4 వెల : రూ.7



# భావనపాడులో బెల్ట్ జోరు



- బడ్డీలో డైరెక్టుగా మద్యం అమ్మకాలు
- భావనపాడు ప్రభుత్వ వైన్ షాప్ నుండి బెల్టుకు తరలింపు
- పట్టించుకోని ఎస్ఈబి అధికారులు

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 9 (వార్త ) : మండలంలో పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతుంది. తీరప్రాంతమైన భావనపాడు లో పక్కనే బడ్డీలో మద్యం కాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. భావనపాడు లో ప్రభుత్వ వైన్ షాపు ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపు ఏర్పాటు చేసి అధిక ధరలకు దిక్కరిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధి ఫాలో అవుతున్నాయి. అయితే ఈ బెల్ట్ షాపులకు భావనపాడు ప్రభుత్వ వైన్ షాప్ నుండే ఎక్కువగా మద్యం తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ వైన్ షాప్ సిబ్బంది ఒక్కో బాటిల్ పై కొంత అదనంగా వసూలు చేస్తూ బెల్టు బాబులకు మద్యం అందిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.



వైన్ షాపు నుండి బెల్టు బాబులకు మద్యం తరలించడంతో బెల్ట్ షాపుల ద్వారా ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం సమకూరుతుందని, అందుకే ఆదాయాన్ని పెంచుకోవాలని ఉద్దేశంతో అధికారులు బెల్ట్ షాపులను అంతర్గతంగా ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో బెల్ట్ షాపులపై మహిళలు నుండి అభ్యంతరాలు వ్యక్తమవు తున్న ఎవరూ పట్టించు కోవడం లేదని విమర్శలు వినిపి స్తున్నాయి. ఎంత జరుగుతున్న స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. అయితే కొన్ని గ్రామాలలో బెల్ట్ షాపు ఏర్పాటు చేసేందుకు వేలమేస్తున్నట్లు, గ్రామ పెద్దలే కలిసి గ్రామ అభివృద్ధికి కొంత సొమ్ము ఇవ్వాలని తీర్మానాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మండలంలో ఏ గ్రామాలలో వేలం వేశారన్న పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఏదేమైనా బెల్ట్ షాపులపై ప్రత్యేకంగా నియమించిన స్పెషల్ ఇన్ఫోర్స్మెంట్ అధికారులు చేపట్టి బెల్టు బాబుల బెల్ట్ తీయాలని పలువురు కోరుతున్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## శ్రీముఖలింగంలో మెడికల్ క్యాంపు



జలుమూరు సెప్టెంబర్, 9 (వార్త): ఎలమంచిలిలో శ్రీముఖలింగంలో డాక్టర్ పి.సుజాత ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు జరిగింది. కాచి చల్లార్చిన నీరు తాగాలని, వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, కాలికి చేతులకి ఆయిల్ అప్లై చేయాలని సుజాత ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు రోగులను పరీక్షించి మందులు అందజేశారు.

# అమ్మ ఇలాఖాలో రహదారికి మార్గం కరువు





ఆమదాలవలస రూరల్ సెప్టెంబరు 9 (వార్త): మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సతీమణి ప్రాతినిధ్యం వహిస్తున్న కలివరం పంచాయతీలో రోడ్లు పూర్తిగా ధ్వంసమై కాలు పెట్టడానికి కూడా వీలులేని పరిస్థితి నెలకొంది. ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని రహదారులన్నీ నీట మునిగి గ్రామస్థుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎలాగూ రోడ్లను పట్టించుకోలేదు. కనీసం ఇప్పుడైనా ఒక సర్పంచ్‌గా స్పందించక పోవడం అత్యంత బాధాకరమని స్థానికులు వాపోతున్నారు. తమ్మినేని కుటుంబం నలభై ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ చరిత్రలో గ్రామానికి చేసిందేమీ లేదని, కనీస వసతులు కూడా కల్పించని దౌర్భాగ్య స్థితిలో గ్రామాన్ని నెట్టేశారని గ్రామస్థులు ఆక్రోసం వెల్లగక్కుతున్నారు. ప్రధాన రహదారి నుండి కలివరం గ్రామానికి వెళ్లాలంటే మోకాళ్ళ లోతు నీటిలోంచి వెళ్ళాల్సి వస్తుందని వారు వాపోతున్నారు.

తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు యాక్షన్‌లోకి వెలిపోతాను అంటూ హడావిడి చేసిన సదరు సర్పంచు ఇప్పుడు ఏమైపోయారని పంచాయతీ వాసులు ప్రశ్నిస్తున్నారు.

సర్పంచుల ఖాతాలోని ఆర్థిక సంఘం నిధులతో రోడ్ల మరమ్మత్తులు చేపట్టి గ్రామానికి రహదారి మార్గం కలిగించాలని పంచాయతీ వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఇన్నాళ్ళూ రాజకీయాన్ని వ్యాపారంగా మార్చి ఆర్థికంగా ఎదిగిన తమ్మినేని కుటుంబం ఇకనైనా చిత్తశుద్ధితో సొంత ఊరికి కొంతైనా మేలు చేసి ప్రజల మన్ననలు పొందాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# పీడిత ప్రజలు ఐక్యతే మా లక్ష్యం

**ఇరుపార్టీలు కలిసిపోయాము**

**విడిగా కుమారన్న సంతాప సభలు.. ఎందుకు?**

**విప్లవ పార్టీల్లో గందరగోళం..**

**నేడు ఉద్యనేత కుమారన్న వర్ధింతి సభలు**

**రెండు చోట్ల ఇరుపార్టీలు సభలు..?**




పలాస సెప్టెంబర్, 9 (వార్త): శ్రీకాకుళసాయుధ నక్సలభరి ఉద్యమ నేత నిస్వార్థ రాజకీయ విప్లవ నాయకుడు పోతనపల్లి కుమార్ అలియాస్ కుమార్ అన్న ఉద్దాన ప్రాంతంతో పాటు గిరిజన మైదాన ప్రాంతాల్లో జరిగే అనేక విప్లవ పోరాటంలో పాల్గొని అనేక కేసుల్లో నమోదైన చివరి వరకు ప్రజల కోసమే పనిచేసిన కామ్రేడ్ కుమార్ అన్న 26 వర్ధంతి సభలు ఈనెల 10న ఒకే పార్టీ అని చెప్పుకునే వాళ్ళు విడివిడిగా సంతాప సభలు చేయడాన్ని విప్లవ శ్రేణుల్లో గందరగోళం నెలకొంది. నిజానికి శ్రీకాకుళ ఉద్యమ నేత గా పీడితి ప్రజల కోసం తమ ప్రాణాలను కామ్రేడ్ కుమార్ అన్న సీతారాముల కోసం రేపు జరగబోయే వర్ధంతి సభలు ఉద్దానంలో పెద్ద చర్చ నీ అంశంగా మారింది. సిపిఐ ఎం న్యూ డెమోక్రసీ పార్టీలు ఇటీవల కలిసినట్టుగా సమాచారం. ఈ




మేరకు కేంద్ర రాష్ట్ర కమిటీలు ఓ ప్రకటన కూడా చేశాయి. అయితే శ్రీకాకుళం జిల్లా ఉద్దాన ప్రాంతంలో న్యూ డెమోక్రసీలోని రెండు పార్టీలు పైన కలిసినట్టుగా కలిశాయి. ఇక్కడ ఉద్దానంలో విడివిడిగా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీలపై ఉద్దాన విప్లవ అభిమానులు గందరగోళంలో పడ్డారు. కామ్రేడ్ కుమార్ అన్న ఎక్కడ మృతి చెందారో ఆ ప్రాంతమైన పలాస మండలం పెదగంతారులో 26వ వర్ధంతి సభను నిర్వహిస్తున్నామని న్యూ డెమోక్రసీ పార్టీ ఓవర్గము వెల్లడించింది. ఇదే క్రమంలో అదే న్యూ డెమోక్రసి పార్టీకి చెందిన మరో వర్గం పలాస మండలం కొండాలోగాము లో కుమారుల సంతాప సభ నిర్వహిస్తున్నట్టు మరో వర్గం తెలిపింది. దీంతో విప్లవ ఉద్దానంలో రేపటి కుమార్ అన్న సంతాప సభలు విప్లవ ప్రజానీకంలో గందరగోళం నెల కొందని చెప్పక తప్పదు. ప్రజలు కోసం నిత్య పోరాటలు చేసే విప్లవ పార్టీలు ఉద్దానం విప్లవ ప్రజలకు గందరగోళం చేయడము విచారకరమని ఇక్కడ వాసులు అంటున్నారు..



# ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## బిజెపి నాయకులు శరత్ కుమార్



మెలియాపుట్టి సెప్టెంబర్ 9 (వార్త): ఇటీవల కాలంలో కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో ప్రజలు ఎక్కడ ఎవరు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సలాన శరత్ కుమార్ అన్నారు. ప్రజలను అప్రమత్తం చేసే క్రమంలో భాగంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు డా. సలాన శరత్ కుమార్ లోతట్టు ప్రాంతంలోనున్న రట్టిని గ్రామంతో మారుమూల, కొండ ప్రాంతాలైన మారాడుకోట, డి.పోలూరు తదితర గ్రామాలలో సోమవారం పర్యటించి అక్కడ గ్రామస్థులతో మాట్లాడారు. అలాగే ఇరిగేషన్ శాఖ ఈఈ శేఖర్ తహసిల్దార్ హనుమంతరావు, ఎంపీడీవో చంద్రకుమారి, ఏవో దాన కర్ణుడు ఆర్ఐ వైకుంఠరావు తదితర ఇతర శాఖ అధికారులు సైతం రట్టిని గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడుతూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు గుర్చి తెలియజేశారు.



## ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు



జలుమూరు సెప్టెంబర్, 9 (వార్త): ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నరసన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు హెచ్చరించారు. జలుమూరు మండలం పర్లాం, మాకివలస గ్రామాలలోని నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఇసుక ర్యాంపులను ఆయన పరిశీలించారు. ఇటీవల కాలంలో రాత్రి వేళల్లో ఇసుక తరలిస్తున్నారని సమాచారం వచ్చిందన్నారు. ఈ మేరకు రాత్రి వేళలో రెవెన్యూ సిబ్బందితో కలిసి గస్తీ నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## కూలిన ప్రహరీ, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



నరసన్నపేట సెప్టెంబర్, 9 (వార్త): నరసన్నపేట మండలంలో అధికంగా కురుస్తున్న వర్షాలకు గుండివిలిపేటలో అగ్రో ఫుడ్ మిల్లుకు చెందిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తోపాటు ప్రహరీ కూలింది. ఆదివారం కురిసిన భారీ వర్షాలకు గాలులకు ఇవి పడిపోయాయని మిల్లు యజమాని పంచిరెడ్డి జగ్గన్న తెలిపారు. రూ.10 లక్షల వరకు ఆస్తి నష్టం ఉంటుందన్నారు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ రూరల్ ఏఈ పల్లి బాలకృష్ణ ఘటన స్థలానికి వెళ్లి విద్యుత్తును నిలిపివేశారు.

## కాలువ బట్టిని శుభ్రం చేసిన గ్రామస్థులు



నరసన్నపేట సెప్టెంబర్, 9 (వార్త): నరసన్నపేట మండలం మాకివలస గ్రామంలోని స్థానిక చెరువుకు వెళుతున్న నీటి కాలువ పూర్తిగా మూసుకుపోవడంతో సాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని మాజీ సర్పంచ్ యాల్ల వేణుగోపాలరావు తెలిపారు. ఈ మేరకు స్థానికులను అప్రమత్తం చేసి సోమవారం ఉదయం చెరువుకి వెళ్లే కాలువగట్టును శుభ్రం చేసుకున్నామని తెలిపారు. గతంలో పూర్తిగా ఈ కాలువ పూడిక పోవడంతో చెరువుకు నీరు అందకుండా పోయిందని వారు తెలిపారు.

## వరద ప్రభావిత ప్రాంతాలపై సమీక్ష



నరసన్నపేట సెప్టెంబర్, 9 (వార్త): నరసన్నపేట మండల ప్రత్యేక, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనురాధ మండల అధికారులతో సోమవారం వరదలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలలో జరిగిన నష్టాన్ని గుర్తించాలని సూచించారు. నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాలను పరిశీలిస్తూ వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

## ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ 17వ బ్యాచ్ ప్రారంభోత్సవం

శ్రీకాకుళం, సెప్టెంబర్, 9 (వార్త): ఏపీఎస్ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు 17వ బ్యాచ్‌కు ఇచ్చే శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ.విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతను మాట్లాడుతూ డ్రైవింగ్ అనునది చాలా కష్టతరమైనదని మన శరీరములో చాలా అవయవాలు సమన్వయం చేసుకొని డ్రైవింగ్ చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్ లు పాటించి డ్రైవింగ్ చేయాలని ఈ నెలరోజుల పాటు క్రమశిక్షణతో నేర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీకాకుళం 1,2 డిపో వారు అసిస్టెంట్ మేనేజర్,డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు. శిక్షణ వివరాలకు 7382923293, 7095040608, 7382924758 ను సంప్రదించాలన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



రైతు భరోసా

## అందని మద్దతు ధర.. దశాబ్దాలుగా ఉద్యమాలు.. పాలకులు మారుతున్నారు

## జీడి రైతులకు న్యాయము లేదంటున్నా రైతు సంఘాలు

పలాస సెప్టెంబర్ 8, (వార్త): ఉద్దాన ప్రాంతానికి ప్రధాన జీవనాధారమైన జీడి పంటకు మద్దతు కోసం వామపక్షా విప్లవ పార్టీలు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్నప్పటికీ జీడి రైతుకు మద్దతు ధర ఇంతవరకు లభించడం లేదు. కూటమి సర్కార్ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కు రైతు సంఘాలు ఇదివరకే వినతిపత్రాలు ఇచ్చారు. 80 కేజీల జీడిపప్పులు బస్తా 16000 మద్దతు ధర చెల్లించాలని, అలాగే జీడి బోర్డు ఏర్పాటు చేయాలని, కేంద్రాల ద్వారా జీడిపిక్కలు కొనుగోలు చేయాలని రైతు సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలోని వజ్రపు కొత్తూరు, మందస, సోంపేట, పలాస,

# తగ్గిపోయిన జీడి దిగుబడి









కవిటి, కంచిలి ప్రాంతాలలో 46.744 ఎకరాల్లో జీడి పంట సాగు అవుతుంది. ఎకరాకు సుమారు నాలుగు బస్తా దిగుబడి వస్తుందని వెల్లడిస్తున్నారు. రెండు లక్షల బస్తాలకు గాను 200 టన్నులు దిగుబడి రావాల్సి ఉంది. కానీ ఈ ఏడాది ఎకరాకు రెండు బస్తాలు దిగుబడి రావడంతో లక్ష బస్తాలు, 100 టన్నుల వరకు దిగుబడి వచ్చిందని అధికారులు తెలుపుతున్నారు. చెబుతున్నారు. ఇదిలా ఉండగా విదేశాల నుంచి జీడిపప్పులు ఈ ప్రాంతానికి తీసుకురావడం వలన ఇక్కడ పండించే జీడి రైతులకు నష్టం వాటిల్లతోందని రైతు సంఘాలు అంటున్నాయి. ప్రస్తుతం జీడిపప్పులు బస్తా 12 వేల రూపాయలకు పడిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దేశంలోనే జీడిపప్పు పండించడంలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. ఎనిమిది జిల్లాల్లో 1.83 లక్షల ఎకరాల్లో జీడిపంట పండిస్తున్నారు. రాష్ట్రంలో పలాస జీడిపప్పు అత్యంత గుర్తింపు పొందింది. వ్యాపారస్తులు, దళారులు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా దోపిడీ చేస్తున్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న జీడిపప్పు ద్వారా స్వదేశీ జీడి రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం జీడి పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించేందుకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి. అలాగే దిగుమతులపై సుంకాన్ని విధించాలి. 80 కేజీల బస్తాకు కనీస మద్దతు ధర రూ.16,000 ప్రకటించాలి. జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, జీడి పంటకు బ్యాంకు రుణాలు అందజేయాలి. ఆర్బీకేల ద్వారా జీడీ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

ఇటు రైతులతో పాటు శ్రామికులకు మోసం జరుగుతుందని సంఘాలు తెలిపారు.

రైతులతో పాటు శ్రామికుల శ్రమను కూడా వ్యాపారస్తులు దోచుకుంటున్నారు. జీడిపప్పు కాల్చి కొట్టి ప్రాసెస్ చేసే పనిలో కార్మికులకు ఎక్కువ ఉపాధి దొరికేది. ఇప్పుడు అన్ని పనులు యంత్రాలే చేయడం వల్ల కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. వాతావరణ కాలుష్యం పేరుతో బాయిలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. పట్టణ ప్రజలు కాలుష్యం పెరుగుతోందని ఆందోళన చేపట్టడంతో పలాస కేంద్రంగా జరిగే ప్రాసెసింగ్‌ను గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని రైతుల దగ్గరే పంటను నిల్వ ఉంచి, తాత్కాలిక షెడ్లు అద్దెకు తీసుకొని చేస్తున్నారు. తద్వారా ప్రభుత్వానికి పన్నులు ఎగ్గొట్టడంతో పాటు అతి తక్కువ వేతనాలకు గ్రామాల్లో మహిళా కార్మికుల శ్రమ దోచుకుంటున్నారు. రైతాంగం, ఉపాధి కోల్పోతున్న కార్మికులు.. దళారీ వ్యాపారస్తులకు వ్యతిరేకంగా ఐక్యమై పోరాడాలి. వ్యాపారస్తులు పలాస బ్రాండ్ సొమ్ము చేసుకుంటూ ధరను నియంత్రిస్తున్నారు. ప్రభుత్వం ధృతరాష్ట్రుడిలా వ్యవహరిస్తోందని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని జీడి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని రైతులు రైతు సంఘాలు కోరుతున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# పలాస అక్రమ ప్లాస్టిక్ వ్యాపారానికి సూరీడే మూల పురుషుడు

**పలాస ప్లాస్టిక్ భూత మాంత్రికులు ఆరుగురు?..**

**ఈ అక్రమ ప్లాస్టిక్ బిజినెస్‌లో రాజస్థానీయులు**

**నలుగురు అధికారులకు మంత్లీ మాముళ్లు..**










పలాస సెప్టెంబర్ 9 (వార్త ): పలాస కేంద్రంగా అక్రమ ప్లాస్టిక్ వ్యాపారానికి మూలపురుషుడు ఆ సూర్యుడే ఆ సూర్యుని నాయకత్వంలో మరో ఐదుగురు ప్లాస్టిక్ భూత మాంత్రియులు ఉన్నారు. కోట్లలో బిజినెస్ చేస్తూ అధికారులకు ఆ భూత మాంత్రికులు అధికారులకు ముడుపులు ఇస్తున్నరన్న ఆరోపణలు ఉన్నాయి. పర్యావరణానికి పెనుముప్పుగా మారుతున్న నిషేధించబడిన ప్లాస్టిక్ వలన అనేక అనర్థాలు ఉన్నాయని పర్యావరణ సంఘానికి చెందిన వ్యక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బెంగాల్ రాజస్థాన్ విజయవాడ, ఒడిశా లాంటి ప్రాంతాల నుంచి వారానికి ఒకసారి లారీల మీద రాత్రి వేళల్లో పలాస కేంద్రాన్ని నిషేధించబడిన ప్లాస్టిక్ చిన్న పార్టీ కవర్లు మొదలుకొని పెద్ద పెద్ద సంచుల వరకు పలాస కు చేరుతుందన్న సమాచారం. పలాస కొత్తగా వచ్చిన అధికారులు తొలి విడతగా అక్రమ ప్లాస్టిక్ అమ్మకాలు పై చర్యలు చేపట్టారు . వారం తిరంగానే అధికారులకు ఏమైందో గానీ నిషేధించబడిన ప్లాస్టిక్ అమ్మకాలపై చర్యలు తీసుకోవడం మానేశారు. మతలబ్ అంతా ఇక్కడే ఉంది. పర్యావరణానికి పెనుముప్పుగా తయారవుతున్న నిషేధించబడిన ప్లాస్టిక్ అమ్మకాలుపై అధికారులు మౌనంగా ఎందుకు ఉన్నారు ఇట్టే అర్థం అయిపోతుందని చెప్పక తప్పదు.

**తీసుకువెళ్లే ప్లాస్టిక్ సంచులు వలన కలిగే సమస్యలు**

ప్లాస్టిక్ సంచులని సరిగా పారవేయకపోతే, డ్రైనేజి సిస్టమ్ లోకి వెళ్ళి వాటిని మూసి వేయడం వలన అశుభ్రమైన వాతావారణాన్ని కలుగచేసి, నీటి ద్వారా వచ్చే వ్యాధులను కలుగచేస్తాయి. పునర్వినియోగం /రంగుల ప్లాస్టిక్ సంచులు, భూమిలోనికి శ్రవించి మట్టిని, ఉప మట్టి నీటిని కలుషితం చేసే కొన్ని రసాయనాలని కలిగి ఉండవచ్చు. పునర్వినియోగం చేయడానికి ఉపయోగించే యూనిట్లు పర్యావరణపరంగా పటిష్టమైనవి కాకపోతే, పునర్వినియోగం సమయంలో ఉత్పత్తి అయ్యే విషపూరిత ఆవిరి వలన పర్యావరణ సమస్యలు కలుగుతాయి. మిగిలిపోయిన ఆహారం కలిగిఉన్న లేదా ఇతర వ్యర్ధ పదార్ధాలతో కలిసిపోయి ఉన్న కొన్ని ప్లాస్టిక్ సంచులను జంతువులు తినడం వలన హానికరమైన ప్రభావాలు కలుగుతాయి. పాడవ్వని, చొచ్చుకు పోనీయని స్వభావంకల ప్లాస్టిక్ కారణంగా, మట్టిలో పారవేస్తే, భూగర్భ జల ఏక్విఫెర్లు నింపకుండా అడ్డుకోవచ్చు. అంతే కాకుండా, ప్లాస్టిక్ ఉత్పాదనల లక్షణాలని మెరుగు పరచడానికి, పాడయ్యే ప్రతి చర్యని నిరోధించడానికి సాధారణంగా ఎడిటివ్లను, ప్లాస్టిసైజర్లను, ఫిల్లర్లను, అగ్నిమాపకాలని, పిగ్ మెంట్లని ఉపయోగిస్తారు. ఇవి ఆరోగ్యం మీద ప్రభావాన్ని కలిగి ఉంటాయని నిపుణులు వెల్లడి చేసారు. ఇప్పటికైనా పై అధికారులు జోక్యం చేసుకొని పలాసలో నిషేధించబడిన ప్లాస్టిక్ అమ్మకాలను నిలుపుదల చేయాలని , ఇంతవరకు అమ్మిన, అమ్ముతున్న ఆరుగురుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణ సంఘం కోరింది.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

సంతబొమ్మాళి, సెప్టెంబరు 9(వార్త): నౌపడ జగనన్న కాలనీలో పేకాట స్థావరంపై సోమవారం నౌపడ పోలీసులు దాడి చేశారు. ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి రూ.11,970లు స్వాధీనం చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిశోర్ వర్మ తెలిపారు. చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## చెరువులో పూల కోసం దిగి ఒకరి మృతి



సారవకోట, సెప్టెంబరు 9(వార్త): నవతల గ్రామానికి చెందిన చల్ల రామా రావు(48) చెరువులో పూల కోసం సోమవారం దిగి ప్రాణాలు కోల్పోయారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయనకు భార్య నారాయణమ్మ, కుమారుడు సురేష్, కుమార్తె లక్ష్మి ఉన్నారు. పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబం వీధిన పడింది.

# జీడి దిగుబడి..!

- సగానికి పైగా తగ్గిన ఉత్పత్తి
- అందని మద్దతు ధర
- జీడి రైతుకు అన్యాయం
- పాలకులు స్పందించాలి
- రైతు సంఘాల డిమాండ్

**ఉద్దానానికి పట్టుకొమ్మ వంటి జీడి ఉత్పత్తి ఈ ఏడాది గణనీయంగా పడిపోయింది. ఎకరాకు నాలుగు బస్తాల దిగుబడి రావాల్సి ఉండగా, రెండు బస్తాలే రావడం కష్టతరంగా తయారైంది. అదీగాక ఆ పంటకు మద్దతు లేకపోవడంతో గోరుచుట్టుపై రోకలిపోటులా తయారైంది జీడి రైతు పరిస్థితి. వ్యాపారస్తులు, దళారులు ఒక్కటై రైతు లను దోచుకుంటుండడంతో వారు ఆర్థికంగా కుదేలైపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. జీడికి సరైన మద్దతు ధర ప్రకటించడంతో పాటు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని అటు రైతులు..ఇటు రైతు సంఘాలు కోరుతున్నాయి.**



(పలాస)

ఉద్దాన ప్రాంతానికి ప్రధాన జీవనాధారమైన జీడి పంటకు మద్దతు కోసం వామపక్షాలు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్నప్పటికీ జీడి రైతుకు మద్దతు ధర లభించడం లేదు. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు రైతుసంఘాలు ఇదివరకే వినతిపత్రాలు ఇచ్చాయి. 80 కేజీల జీడిపప్పు బస్తాకు రూ.16000 మద్దతు ధర చెల్లించాలని, జీడి బోర్డు ఏర్పాటు చేయాలని, రైతు భరోసా కేంద్రాల ద్వారా జీడిపిక్కలు కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

జిల్లాలోని వజ్రపుకొత్తూరు, మందస, సోంపేట, పలాస, కవిటి, కంచిలి ప్రాంతాల్లో 46,744 ఎకరాల్లో జీడి పంట సాగు అవుతుంది. ఎకరాకు సుమారు నాలుగు బస్తాల దిగుబడి వస్తుందని అంచనా. రెండు లక్షల బస్తాలకు గాను 200 టన్నుల దిగుబడి రావాలి. కానీ ఈ ఏడాది ఎకరాకు రెండు బస్తాలు దిగుబడి రావడంతో లక్ష బస్తాలు, 100 టన్నుల వరకు దిగుబడి వచ్చిందని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా విదేశాల నుంచి జీడిపప్పు ఈ ప్రాంతానికి తీసుకురావడంతో ఇక్కడ పండించే జీడి రైతుకు నష్టం వాటిల్లితోందని రైతు సంఘాలు అంటున్నాయి. ప్రస్తుతం జీడిపప్పు బస్తా రూ.12 వేలకు పడిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేస్తేనే..

దేశంలోనే జీడిపప్పు పండించడంలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. ఎనిమిది జిల్లాల్లో 1.83 లక్షల ఎకరాల్లో జీడిపంట పండిస్తున్నారు. రాష్ట్రంలో పలాస జీడిపప్పు అత్యంత గుర్తింపు పొందింది. అయితే వ్యాపారస్తులు, దళారులు.. రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా దోపిడీ చేస్తున్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న జీడిపప్పుతో స్వదేశీ జీడి రైతాంగాన్ని తీవ్ర నష్టానికి గురి చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం జీడి పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించేందుకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాల్సి ఉంది. దిగుమతులపై సుంకాన్ని విధించాలి. 80 కేజీల బస్తాకు కనీస మద్దతు ధర రూ.16,000 ప్రకటించాలి. జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. జీడి పంటకు బ్యాంకు రుణాలు అందజేయాలి. ఆర్‌బీకేల ద్వారా జీడీ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

### ఇటు రైతులకు ..అటు శ్రామికులకు మోసం

రైతులతో పాటు శ్రామికుల శ్రమను కూడా వ్యాపారస్తులు దోచుకుంటున్నారు. జీడిపప్పు కాల్చి కొట్టి ప్రాసెస్ చేసే పనిలో కార్మికులకు ఎక్కువ ఉపాధి దొరికేది. ఇప్పుడు అన్ని పనులు యంత్రాలే చేయడంతో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. వాతావరణ కాలుష్యం పేరుతో బాయిలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. పట్టణ ప్రజలు కాలుష్యం పెరుగుతోందని ఆందోళన చేపట్టడంతో పలాస కేంద్రంగా జరిగే ప్రాసెసింగ్‌ను గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని రైతుల దగ్గరే పంటను నిల్వ ఉంచి, తాత్కాలిక షెడ్లు అద్దెకు తీసుకొని చేస్తున్నారు. తద్వారా ప్రభుత్వానికి పన్నులు ఎగ్గొట్టడంతో పాటు అతి తక్కువ వేతనాలకు గ్రామాల్లో మహిళా కార్మికుల శ్రమ దోచుకుంటున్నారు. రైతాంగం, ఉపాధి కోల్పోతున్న కార్మికులు.. దళారీ వ్యాపారస్తులకు వ్యతిరేకంగా ఐక్యమై పోరాడాలి. వ్యాపారస్తులు పలాస బ్రాండ్ సొమ్ము చేసుకుంటూ ధరను నియంత్రిస్తున్నారు. కానీ ప్రభుత్వం ధృతరాష్ట్రుడిలా వ్యవహరిస్తోందని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని జీడి రైతులకు న్యాయం చేయాలని రైతులు, రైతు సంఘాలు కోరుతున్నాయి.

# ప్రపంచ విప్లవాల వేగుచుక్క మావో




పలాస, సెప్టెంబరు9(వార్త): మావో చిరస్మరణీయుడని, ప్రపంచ విప్లవాల వేగు చుక్క అని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు కొనియాడారు. కామ్రేడ్ మావో 48వ వర్ధంతి సభ సోమవారం పలాస మండలం తర్లకోట పంచాయతీ కొథారింగి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచన విధానం ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలకు దిక్సూచిగా మారాయన్నారు. వ్యవసాయక దేశాల విప్లవాన్ని ఎలా తీసుకురావాలి, రైతాంగాన్ని విప్లవానికి ఎలా సంసిద్ధత చేయాలో మావో రచనలు తెలియజేస్తాయన్నారు. ఈ దేశానికి వ్యవసాయక విప్లవమే పరిష్కార మార్గం అన్నారు. నూతన ప్రజాస్వామ్యక విప్లవం విజయవంతంతోనే కామ్రేడ్ మావోకి నివాళులర్పించినవాళ్లవుతామన్నారు. మావో ఆశయాలను సాధిద్దామన్నారు. కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, సవర సోమేశ్వరరావు, సవర బంగ్లా కుమార్ పాల్గొన్నారు.

## నేడు కుమారన్న 26 వర్ధంతి సభ

పలాస, సెప్టెంబరు 9 (వార్త): శ్రీకాకుళ నక్సల్బరి పోరాట యోధుడు పోతనపల్లి కుమారన్న, సీతారాములు 26వ వర్ధంతి సభ మంగళవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పలాస మండలం పెదగంతరలో ఈ సభ జరుగుతుందన్నారు. ఈ సభకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, అభ్యుదయవాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణ అన్యాయం



మందస, సెప్టెంబరు 9(వార్త): ఎస్సీ వర్గీకరణ అన్యాయమని మందస మండల మాల సామాజిక ఉద్యమ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం వారు మందస డిప్యూటీ తహసీల్దార్ మద్దిల కృష్ణమూర్తికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆర్టికల్ 341, 342 మేరకు ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్ 2/3 మెజార్టీ, రాష్ట్రపతి ఆమోదముద్రతో పాటు దేశంలోని 29 రాష్ట్రాల్లో కనిష్టంగా 15 రాష్ట్రాలు అంగీకారం తెలపాల్సి ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో సుప్రీంకోర్టు ఏకపక్షంగా వర్గీకరణను రాష్ట్రాలకు అప్పగించడం తగదన్నారు. 2011 నుంచి కులగణన లేకుండా వర్గీకరణ చేపట్టడంతో తీవ్ర అన్యాయం జరుగుతుందని వాపోయారు. క్రిమీలేయర్ అశాస్త్రీయమైందని, ఆర్థిక సంబంధాలకు ముడిపడి ఉంటుందన్నారు. తీర్పును తక్షణమే 11 మంది జడ్జిలతో పునః సమీక్షించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో కొత్తపల్లి మోహనరావు, సంక కాళిదాసు, బడియా వల్లభరావు, ఇప్పిలి చంద్రశేఖర్, యానాది వాసుదేవు, నగిరి విజయ్, జడ్యాడ శాంతారావు, మట్ట ధనరాజు, జన్ని దుర్యోధన, చీమల కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఓవీ పేట సమస్యలను పరిష్కరించండి



బూర్జ, సెప్టెంబరు 9(వార్త): ఓవీ పేట గ్రామ సమస్యలను పరిష్కరించాలని బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు సోమవారం ఎమ్మెల్యే కూన రవి కుమార్‌ను కోరారు. ఆదివారం బూర్జలో జరిగిన సర్వసభ్య సమావేశం సందర్భంగా ఆయన ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం గ్రామ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. సింహాద్రినాయుడు సైఫ్యాన్ షట్టర్లు పాడవడంతో సాగునీరు నిర్వహణ సాధ్యపడడం లేదని, తక్షణమే షట్టర్లు, రెండువైపులా రిటర్నింగ్ వాల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీ కాలనీకి మినీ వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలన్నారు. కొత్తగెడ్డ, పాతగెడ్డలపై బ్రిడ్జిలు మంజూరు చేసి, రహదారి పునరుద్ధరించాలని కోరారు.

## 108 ప్రసాదాలతో.. గణపతికి నైవేద్యం



కొత్తూరు, సెప్టెంబరు 9 (వార్త): కొత్తూరులోని గోగుల రామారావు నాయుడు కాంప్లెక్స్ వద్ద వినాయక మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం ఆ గ్రామంలోని రామాలయం వద్ద నుంచి మేళతాళాల నడుమ వినాయకునికి 108రకాల ప్రసాదాలతో..108 మంది మహిళలు భక్తి,శ్రద్ధలతో వినాయక మండపం వరకు ఊరేగింపుగా వచ్చి, స్వామివారికి ప్రసాదాన్ని సమర్పించారు. అనంతరం వారు లలితా దేవి, విష్ణు సహస్ర నామ పారాయణం గావించారు. కార్యక్రమంలో గోగుల బాలచంద్రనాయుడు (బాబు), గోగుల వరప్రసాద్‌నాయుడు, పిన్నింటి రామారావునాయుడు, బుయ్యాల శ్రీనివాస రావు, దీర్ఘాసి రామకృష్ణనాయుడు, పొగిరి రవి, కాంప్లెక్స్ నందు దుకాణదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## యాట్ల బసివలసలో నేల కూలిన మహావృక్షం



పోలాకి, సెప్టెంబరు 9(వార్త):పోలాకి మండలం యాట్ల బసివలస ఎన్నో దశాబ్దాల నాటి మహా వృక్షం నేలకు ఒరిగిపోయింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, గాలులకు పడిపోయిందని సర్పంచ్ మెండ ప్రసాదరావు తెలిపారు. సోమవారం ఉదయం ఇది కూలిపోవడంతో పాటు పక్కనే ఉన్న లగేజ్ వ్యాన్ కూడా నుజ్జునుజ్జ యిందన్నారు. అయితే ఈ ప్రాంతంలో జనావాసాలు లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదని ఆయన తెలిపారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 12న వాసుదేవపురంలో జిల్లా స్థాయి క్విజ్ పోటీలు

మందస, సెప్టెంబరు 9 (వార్త):మందస మండలం కుంటికోట పంచాయతీలోని వాసుదేవపురంలో ఈ నెల 12న జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆ గ్రామ ప్రజలు, యూత్ ప్రతినిధులు తెలిపారు. గౌతమబుద్ధ యూత్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలకు ఎంట్రీ ఫీజు లేదన్నారు. ఒక స్కూల్ నుంచి మూడు టీంలకు మాత్రమే అవకాశం ఉంటుందని, ఒక్కో టీంనకు ఐదుగురు విద్యార్థులు మాత్రమే ఉండాలన్నారు. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులు అర్హులని, అన్ని టీంలకు స్క్రీనింగ్ టెస్ట్ ఉంటుందన్నారు. క్వాలిఫై పొందిన మొదటి 10 టీంలకు క్విజ్ నిర్వహిస్తామన్నారు. పాల్గొనే జట్లకు భోజనం సదుపాయం కల్పిస్తామని, స్కూల్ ఐడీ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలకు రూ.5116లు, రూ.3116లు, రూ.2116లు, షీల్డ్‌తో పాటు 10 టీంలకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామన్నారు. ఈ నెల 11లోగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు ఎం.దామోదర్-9908936407, కె.అఖిల్-6300916942, కె.రామకృష్ణ-9963403964, ఎం.సాయి-8374950683, ఎస్.సింహాచలం-7995986001, బి.భీమారావు-9502223127 అనే సెల్ నంబర్లుకు సంప్రదించాలని సూచించారు.

# గంజాయిపై ఉక్కు పాదం

- ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి
- ఇచ్ఛాపురంలో 25 కిలోల గంజాయి పట్టివేత
- ఆరుగురు అరెస్టు



విలేఖరులతో మాట్లాడుతున్న ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి

ఇచ్ఛాపురం, సెప్టెంబరు 9 (వార్త): జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నట్టు ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఇచ్ఛాపురం సర్కిల్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. పురుషోత్తం చెక్ పోస్ట్ వద్ద గంజాయిని విక్రయిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 25.56 కిలోల గంజాయితో పాటు ఒక ద్విచక్రవాహనం, 7 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గంజాయి విక్రయిస్తున్న పురుషోత్తపురానికి చెందిన బుగ్గ చిరంజీవి, బుగ్గ సావిత్రి, వీకే పేటకు చెందిన తెలుకల కృష్ణసాహు,గంజాయి అందిస్తున్న ఒడిస్సా గంజాం జిల్లా పాత్రపురంనకు చెందిన రవీంద్ర సేథీ, సింహాచలం సేథీతో పాటు తమిళనాడులోని తిరునవెల్లి జిల్లా వేట్టూరుకు చెందిన రమేష్ వేలయత్తంను అరెస్టు చేసినట్లు చెప్పారు. తాను ఎస్పీగా బాధ్యతలు స్వీకరించాక, ఇది జిల్లాలో 3వ కేసు అని చెప్పారు. గంజాయి తాగే వారిపైన కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. యువతను అప్రమత్తం చేస్తూ కళాశాలల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎక్కడైనా గంజాయి రవాణా జరిగితే సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు ఛేధించిన స్పెషల్ బ్రాంచ్ సీఐ ఇమ్మానియేల్‌రాజును ఎస్పీ అభినందించారు . కార్యక్రమంలో జిల్లా క్రైమ్ ఎస్పీ (కాశీబుగ్గ డీఎస్పీ) పాత్రుని శ్రీనివాసరావు, సీఐ మీసాల చిన్నంనాయుడు, టౌన్ ఎస్ఐ ఈ.చిన్ననాయుడు, రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరిస్తాం



ఇచ్ఛాపురం, సెప్టెంబరు 9 (వార్త): ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తమవంతు సహకారం అందిస్తామని వ్యాపారవేత్త అన్వేష్ అన్నారు. సోమవారం సీఐ మీసాల చిన్నంనాయుడు, రూరల్ ఎస్ఐ శ్రీనివాస్‌ను కొంతమంది పాస్టర్లు అన్వేష్‌బాబు ఆధ్యర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి వారిని సత్కరించారు. కార్యక్రమంలో పాస్టర్ ఏలీయా, పాస్టర్ భీమ్మో బెహ్రా, ప్రకాష్, పెద్దలు గోపాల్‌బాబు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబాజీపేటలో వైద్య శిబిరం



నరసన్నపేట, సెప్టెంబరు 9(వార్త): ఉర్లాం పీహెచ్‌సీ వైద్యుడు డా.అరవింద్ సోమవారం అంబాజీపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులను పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కాచి వడబోసిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆక్రమణదారులకు నోటీసులు



జలుమూరు, సెప్టెంబరు 9(వార్త): జలుమూరు మండలం కరకవలసలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి వేస్తున్న షెడ్లను వీఆర్‌వో విజయబాబు సోమవారం అడ్డుకున్నారు. ఆక్రమణదారులకు నోటీసులు అందజేశారు. ప్రభుత్వ స్థలాలు ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట వీఆర్‌ఏలు ఉన్నారు.

## ఈ కేవైసీపై రైతులకు అవగాహన

నరసన్నపేట, సెప్టెంబరు 9(వార్త): మడపాం గ్రామ రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారిని సునీత ఈ కేవైసీపై అవగాహన కల్పించారు. ప్రతి రైతు ఈ కేవైసీ నమోదు చేసుకోకపోతే సంక్షేమ పథకాలు లబ్ధి పొందలేరని హెచ్చరించారు. పొలాలు మునిగిపోతే తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.



# నిలువ నీడ లేని 'ఏకలవ్య' విద్యార్థులు

- వాన నీటిలోనే తడుస్తున్న వైనం
- ఒకే భవనంలో తలదాచుకుంటున్న పరిస్థితి



భామిని/సీతంపేట, సెప్టెంబరు 9 (వార్త): ఏకలవ్య విద్యార్థులు నిలువ నీడ లేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటీడీఏ పరిధిలోని ఏకలవ్య పాఠశాల భామిని (కో- ఎడ్యుకేషన్)లో 6 నుంచి 10వ తరగతి వరకు 480మంది, ఇంటర్‌లో 180మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికోసం భామినిలో 16 ఎకరాల్లో భవన నిర్మాణాలు నాలుగేళ్లుగా కొనసాగుతున్నాయి.కానీ నేటికీ పూర్తయిన పరిస్థితి లేదు. తాత్కాలికంగా కొత్తూరు పోస్ట్‌మెట్రిక్ హాస్టల్‌లో చదువులు కొనసాగుతున్నాయి. ప్రతీ ఏడాది కొత్తగా చేరుతున్న విద్యార్థులు సంఖ్య పెరుగుతోంది. దీంతో 6 నుంచి 9వ తరగతికి చెందిన 180మంది విద్యార్థులకు మల్లి గురుకులానికి తరలించి విద్య, వసతి సౌకర్యాలు కల్పించారు. కానీ అక్కడ విద్యార్థులు నరక యాతన అనుభవిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో విద్యార్థులకు నీటి కొరత, వర్షాకాలంలో పాడైన భవనాలు కారిపోతున్నాయని.. ఎలా ఉండాలో అర్థం కానీ పరిస్థితి ఉందని వారు వాపోతున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విద్యార్థుల్లు బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలు ఎలా ఉన్నారని చూడటానికి వెళ్తే విద్యార్థులు రూంలో గొడుగులు పట్టుకుని కూర్చున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.


## సమస్య పరిష్కారానికి చర్యలు

**- ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్ రెడ్డి**

భామిని, సెప్టెంబరు 9 (వార్త): భామిని ఏకలవ్య పాఠశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులను అక్కడికి తరలించే ప్రక్రియను వేగవంతం చేస్తామని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మల్లి గురుకుల పాఠశాలను పరిశీలించి,అక్కడ ఉన్న భామిని ఏకలవ్య పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. తక్షణ పరిష్కారం కింద ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. ఇతర సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.10 లక్షలు విరాళం అందజేసిన ఎమ్మెల్యే మామిడి



పాతపట్నం, సెప్టెంబరు 9 (వార్త): విజయవాడ వరద భాదితుల సహాయార్థం సీఎం సహాయనిధికి రూ.పది లక్షలను పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అందించారు. సోమవారం ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చెక్‌ను అందజేశారు.

**విజయవాడ ఈస్ట్ 16వ డివిజన్‌లో పర్యటన**

విజయవాడ ఈస్ట్ 16వ డివిజన్‌లో సోమవారం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు భూపేష్ గుప్తా నగర్‌లో వరద నష్టం గణనలో భాగంగా ఇంటింటికీ వెళ్లి వరద బాధితులకు నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే ఎంజీఆర్ పంపిణీ చేశారు. వరదల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆయన పరామర్శించి, ధైర్యం చెప్పారు. ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన వరద బాధితులకు భరోసా కల్పించారు.

## ఘనసరలో ఘనంగా దీపాలంకరణ

భామిని, సెప్టెంబరు 9 (వార్త): ఘన సర గ్రామంలోని పొందరవీధిలో సోమ వారం రాత్రి దీపాలంకరణ ఆకట్టు కుంది. గ్రామంలో వినాయకచవితి ఉత్స వాల నేపథ్యంలో పొందరవీధిలో 'వినా యకుడు' ఆకారంలో దీపాలంకరణ చేప ట్టారు. గ్రామ మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంత రం సాయంత్రం ఉట్టి సంబరం, రాత్రి దీపాలంకరణ జరిపారు. గ్రామపెద్దలు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## వరద నీరు తొలగింపునకు చర్యలు

గార, సెప్టెంబరు 9 (వార్త): గార మండలం అంబళ్లవలస గ్రామంలో పారిశుద్ధ్య పనులు వేగంగా సాగుతున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారులన్నీ జలమయమయ్యాయి. దీంతో అప్రమత్తమైన గ్రామ సర్పంచ్ కాలువలో పిచ్చి మొక్కలు, పూడిక తీయించారు. వరద నీరు బయటికి పంపించేందుకు జేసీబీతో తగు చర్యలు చేపట్టారు. దీంతో అంబళ్లవలస గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# అనుక్షణం..అప్రమత్తం

● నదీ తీర గ్రామాల్లో అధికారుల సుడిగాలి పర్యటన ● మహేంద్ర తనయను పరిశీలించిన జేసీ ●గ్రామాల్లో నేతల పరిశీలన

మెళియాపుట్టి, సెప్టెంబరు 9 (వార్త): వర్షాలకు వాగులు, నదుల్లో నీటి ప్రవాహం పెరుగుతుండడంతో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలకు ఎక్కడ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. మహేంద్రతనయ నదిలో నీటి ప్రవాహం పెరగడంతో లోతట్టు ప్రాంతమైన మెళియాపుట్టి మండలంలోని రట్టిని గ్రామాన్ని సోమవారం సాయంత్రం ఆయన సందర్శించారు. క్షేత్రస్థాయిలో నదీ పరివాహక ప్రాంతాన్ని, నీటి మట్టాన్ని పరిశీలించారు. ఇరిగేషన్ శాఖధికారులతో పాటు స్థానికులతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారు. మహేంద్ర తనయ వరద నీటి ఉధృతి పెరిగినట్లయితే గ్రామంలోకి నీరు ప్రవేశిస్తుందని వారు తెలిపారు. నది నుంచి రక్షణగా రిటర్నింగ్ వాల్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు జేసీ దృష్టికి తీసుకెళ్లారు. అంతకుముందు మెళియాపుట్టిలోని మహేంద్ర తనయనది వంతెనపై నుంచి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. గతంలో తిత్లీ తుఫాన్ తదితర



సమయాల్లో వరద ఉధృతి ఎలా ఉందో టీడీపీ నాయకుడు బొచ్చు ప్రసాదరావు జేసీ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సంబంధించి జేసీ.. వంశధార ఈఈ శేఖర్‌తో మాట్లాడారు. ఆయన వెంట టెక్కలి ఆర్డీవో సుదర్శనదొర, ప్రత్యేకధికారి, వెటర్నరీ ఏడీ రవివర్మ, తహసీల్దార్ హనుమంతరావు, ఎంపీడీవో చంద్రకుమారి, వ్యవసాయాధికారి దానకర్ణుడు, ఆర్ఐ వైకుంఠరావు, మండల పరిషత్ ఏవో తిరుపతి పట్నాయక్, వీఆర్వో వెంకటరమణ, ఇతర శాధికారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.




పాతపట్నం, సెప్టెంబరు 9(వార్త): మహేంద్రతనయ నది ఉధృతిని సోమవారం టెక్కలి ఇన్‌చార్జి ఆర్డీవో డి.సుదర్శన్‌దొర పరిశీలించారు. పాతపట్నం పంచాయతీ పరిధిలోని నీలకంఠేశ్వర ఆలయ సమీపంలో నదిపై ఉన్న కాజ్‌వేను ఆయన పరిశీలించారు. ఈ కాజ్‌వేపై నుంచి హరిజన గోపాలపురం, కాపుగోపాలపురం గ్రామస్థులకు తాత్కాలికంగా రాకపోకలు నిలిపివేయాలని అధికారులకు ఆయన సూచించారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామాలపై అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఆర్డీవో వెంట పాతపట్నం మండల ప్రత్యేక అధికారి కె.జయ్‌కార్తీక్, తహసీల్దార్ ఎస్.కిరణ్‌కుమార్, ఎంపీడీవో జయంత్ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## మహేంద్ర తనయా నదీ ప్రవాహాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

పాతపట్నం, సెప్టెంబరు 9 (వార్త): ఏవోబి సరిహద్దు..పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని మహేంద్ర తనయా నదీ ప్రవాహాన్ని సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పరిశీలించారు. నదిలో వరద నీటి ప్రవాహం, ఉధృత్తిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అప్రమత్తంగాఉండాలని అధికారులకు సూచించారు. జేసీ వెంట టెక్కలి ఇన్‌చార్జి ఆర్డీవో సుదర్శన దొర, తహసీల్దార్ ఎస్.కిరణ్‌కుమార్, ఆర్ఐ భువన్, వీఆర్‌వో పార్థసారథి, సిబ్బంది ఉన్నారు.

## తుఫాన్ ప్రభావం పై ప్రత్యేకాధికారి సమీక్ష



**సారవకోట:** సారవకోట మండల పరిషత్ కార్యాయలంలో సోమవారం మండల ప్రత్యేకాధికారి వాసుదేవరావు సమీక్ష నిర్వహించారు. వర్షాలకు దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ పోల్స్, పాఠశాల ప్రహరీలు, ఇళ్లు, పంట పొలాలు గురించి ఆయన ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. తుఫాన్‌తో వచ్చే వరదలపై అప్రమత్తంగా ఉండాలని చూచించారు. సచివాలయం సిబ్బంది ఆయా సచివాలయాల్లో వచ్చే సమాచారం మండల స్థాయి అధికారులకు తెలియజేయాలన్నారు.

## నీట మునిగిన తంపర భూములు

(సారవకోట)

సారవకోట మండలంలో నౌతల గ్రామానికి సమీపంలో ఉన్న తంపర భూములు నీట మునిగాయి.

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఒడిశాలోని మహేంద్ర తనయలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఈ భూములు సుమారు 80 ఎకరాలు నీటిలో తేలి యాడుతున్నాయి. ఏటా ఇక్కడ వర్షాలు అధికం అయితే ఇదే పరిస్థితి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పాతపట్నం, సెప్టెంబరు 9 (వార్త): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనంతో కురుస్తున్న భారీ వర్షాలపై నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి సూచించారు. వర్షాభావ ప్రాంతాల్లోని ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరూ అనవసరంగా బయటకు రావద్దని కోరారు. ముఖ్యంగా పాతపట్నం నియోజకవర్గంలో నదీ పరీవాహక లోతట్టు ప్రాంతాల్లో ఉన్న గ్రామస్థులు అప్రమత్తంగా ఉంటూ వరద ప్రభావం అధికంగా సంభవిస్తున్న యెడల ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు, పునరావాస ప్రదేశాలకు తరలివెళ్లాలని సూచించారు. అధికంగా నీరుప్రవహిస్తున్నప్పుడు వంతెనలు, కాజ్ వేల పైనుంచి ఎవరూ ప్రయాణం చేయవద్దని, నీటి ప్రవాహం తగ్గేవరకు వేచియుండాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాడి పశువులు, మూగ జీవాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వాటికి రక్షణ కల్పించాలని కోరారు.



## గొట్టా బ్యారేజ్‌ని పరిశీలించిన బీజేపీ నేత సిరిపురం



ఎల్ఎన్ పేట, సెప్టెంబరు 9 (వార్త): జిల్లాలో విస్తారంగా వర్షాలు కురవడంతో వంశధార నదికి వరదలు వచ్చే అవకాశం ఉన్నందున గొట్టాబ్యారేజ్‌ని పాతపట్నం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు పరిశీ లించారు. ఒడిశా క్యాచ్‌మెంట్ ఏరియాలో అధిక శాతం వర్షాలు కురవడంతో వంశధార నదికి వరద నీరు పోటెత్తడంతో నదీ పరీవాహక గ్రామాలకు వరద నీరు వచ్చే ప్రమాదం ఉందన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా సంబంధిత అధికారులను వెంటనే సంప్రదించాలన్నారు. నదీ పరివాహక గ్రామాలను ఎప్పటికప్పుడు సందర్శించి, ప్రజలను చైతన్యపరచా లని అధికారులను కోరారు. గొట్టా బ్యారేజీలో సిల్ట్, గుర్రపు డెక్క మొత్తాన్ని తొలగిస్తే డెప్త్ పెరిగి స్టోరేజీ పెరుగుతుందని సూచించారు. ఈయన వెంట పలువురు బీజేపీ నాయకులు ఉన్నారు.



## నదీ తీర గ్రామాలను పరిశీలించిన వైసీపీ నాయకులు

ఎల్ఎన్ పేట, సెప్టెంబరు9(వార్త): వంశధార నదీ తీర గ్రామాలను మండల వైకాపా నాయకులు పరిశీ లించారు. దబ్బపాడు, వాడవలస,మిరియాపల్లి తది తర గ్రామాల్లో పర్యటించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ సభ్యుడు కిలారి త్రినాథులు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రామారావు, మండల అధ్య క్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, సర్పంచులు లుకలాపు సుధీర్, సర్పంచ్ ప్రతినిధి ముద్దాడ లక్ష్మణరావు, ఎంపీటీసీ ప్రతినిధి పల్లి సంజీవరావు, మాజీ సర్పంచ్ ముగడ జనార్ధరావు, పి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



... 532001 ... 532001 ... 9963063761, 9160000247, ...:016413